## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

పత్రికా ప్రకటన తేది.19.01.2019.

## ఈవ్‌టీజింగ్ పాల్పడుతూ పట్టుబడ్డ 52 మందికి ఈవ్‌టీజర్స్‌కు కౌన్సిలింగ్

సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలకు క్షేత్రస్థాయిలో పరిష్కార మార్గాలు చూపి వారికి తగు రీతిలో న్యాయం చేసి, మరియు వారికి సాధికారికతను అందించేందుకు, మహిళలకు భద్రత మరియు రక్షణ కలిగించేందుకు విజయవాడ పోలీస్ కమీషనర్ గారి ఆదేశాల మేరకు పోలీస్ శాఖ కృషి చేయడం జరుగుతుంది. ఇందులో భాగంగా నగరంలో సమస్యాత్మక ప్రదేశాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో మహిళలు మరియు యువతులను ఈవ్‌టీజింగ్ చేస్తున్న వ్యక్తులను "మహిళా రక్షక్" బృందాలు అదుపులోకి తీసుకుని, పట్టుబడ్డ ఈవ్‌టీజర్లలో మార్పు తీసుకువచ్చేందుకు కౌన్సిలింగ్ ప్రక్రియ నిర్వహిస్తున్న విషయం విధితమే.

ది.19.01.2019న ఈవ్‌టీజింగ్ చేస్తూ పట్టుబడిన 52 మంది ఈవ్‌టీజర్స్‌కు మహిళా పోలీస్‌స్టేషన్ నందు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కౌన్సిలింగ్ కార్యక్రమంలో మహిళా పోలీస్‌స్టేషన్ ఏసిపి శ్రీ వి.వి.నాయుడు గారు మాట్లాడుతూ...విజయవాడ సిటీలో కాలేజీలు, స్కూల్‌ల దగ్గర అనుమానాస్పదంగా తిరుగుతూ ఆడ పిల్లలను ఈవ్‌టీజింగ్ చేస్తూ మరియు మైనర్ బాలికలను సిటీ బయటకు తీసుకొని వెళ్ళుతున్న అబ్బాయిలను పట్టుకోవడం జరిగిందని. వీరిలో ఎక్కువగా యువకులు 10వ తరగతి, ఇంటర్ చదువుతున్న బాలికల వెనుక తిరుగుతూ వారిని ప్రేమిస్తున్నామని, వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని, వారిని కూడా పట్టుకుని కౌన్సిలింగ్ నిర్వహించి ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడమైనది.

ఎక్కువగా అబ్బాయిలు మైనర్ అమ్మాయిలను ప్రేమ పేరుతో సిటీ బయట ప్రదేశాలకు తీసుకొని వెళ్ళుతున్నారని, అక్కడ ఏమైనా జరిగితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించినారు, మైనర్ బాలికలను వారి తల్లి దండ్రులకు తెలియకుండా తీసుకుని వెళ్ళరాదని అలా తీసుకొని వెళ్ళిన వారిపై కేసులు నమోదచేయడం జరుగుతుందన్నారు.

సమాజంలో నైతిక విలువలు దిగజారుతున్నాయని చెప్పినారు, మనం ఒకరికి మంచి చేయకపోయిన పర్వాలేదు కాని మరొకరికి హాని తలపెట్టి సమాజానికి భారంకాకుండా ఉండాలని చెప్పినారు. తల్లిదండ్రులను గౌరవించి వారి చెప్పనట్లు నడుచుకోవాలని అన్నారు. ఏవయస్సులో చేయవల్సిన పని ఆ వయస్సులో చెయ్యాలన్నారు.

వాహనాలను నడిపే ప్రతి ఒక్కరు తప్పని సరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపడం వలన ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని, ఈ సందర్భంగా ఏసిపి గారు చట్టాలగురించి వివరించడం జరిగింది. ఈ కౌన్సిలింగ్ ఒక మంచి అవకాశంగా భావించి వీరిలో మార్పురావాలన్నారు.

ఈ కౌన్సిలింగ్ కార్యక్రమంలో మహిళా పోలీస్‌స్టేషన్ ఏసిపి శ్రీ వి.వి.నాయుడు, మహిళా మిత్ర కౌన్సిలర్‌లు శ్రీ ఆర్.నాగేశ్వర రావు, శ్రీ రామకృష్ణ, శ్రీ నారాయణ, శ్రీమతి మాలతి, శ్రీమతి రోజా, శ్రీమతి సలోమీ, శ్రీమతి గణేశ్వరమ్మ, శ్రీమతి లీలావతి మరియు మహిళా రక్షక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

-- xx --